క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న సభ్యులు, నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రంలో ఆదివారం ఆవోపా (ఆర్య వైశ్య ఆఫీసర్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవోపా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వంగవేటి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఉప్పల రామకృష్ణ, చేపూరు నరసింహారావు, కార్యదర్శులుగా డాక్టర్ చీదెల నాగేందర్, సోమిశెట్టి సురేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అవోపా ప్రధాన కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బిజ్జాల బాబురావు, ఆర్యవైశ్య ప్రముఖులు గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, మాశెట్టి అనంతరాములు, పోలిశెట్టి నరసింహారావు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

నడిగూడెం : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు (సోమవారం) నిర్వహించనున్న టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బండారు గుర్వయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం, నాయకులు కందుకూరి వీరబాబు, బండారు నాగరాజు, శ్రీనివాస్, బొడ్డుపల్లి కృష్ణయ్య, నెమ్మాది సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ



హెచ్‌ఎంకు మైక్ సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : మండలంలోని సోమారం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 'పే బ్యాక్ టూ సొసైటీ' నినాదంతో పాఠశాలకు రూ.15వేల విలువైన మైక్‌సెట్‌ను ఆదివారం పాఠశాల హెచ్‌ఎం ఆర్. శ్రీనుకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోరేపల్లి రవి, మహ్మద్ మోయిజ్, గడగోజు విజయ్, పవన్‌కుమార్, జానకిరాములు, రహిమ్, సోమయ్య, బాజీ, మహిమూద్, కిరణ్, వెంకన్న, సోమ్లా, పాండు, అంజి, సైదులు తదితరులున్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్‌ఎస్

మునగాల : మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ బీసీ వర్గాలను పట్టించుకోకుండా అడ్డగోలుగా సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ పార్టీల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. బీసీ రుణాలను మంజూరు చేయకుండా బీఆర్‌ఎస్ పార్టీ బీసీలను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రుణాలను విడుదల చేయాలని కోరారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



గ్రామదేవతలకు పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని జామ్లాతండాలో ఆదివారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గిరిజనులు గ్రామదేవతలకు, బొడ్రాయికి డప్పునృత్యాలతో ఊరేగింపుగా మహిళలు బోనాలు సమర్పించారు. అనంతరం తమ కోరికలు తీర్చాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు అనిత, నాయకలు భాస్కర్‌నాయక్, శ్రీనునాయక్, చంద్రమౌళినియక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఈనెల 31న జరిగే మారోజు వీరన్న జయంతి ఉత్సవాల పోస్టర్‌ను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరి పట్టణంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రవీందర్, సోమాచారి, ధీన్‌దయాళ్, ఉప్పలయ్య, నరేష్, మధు, చారి, నాని, శ్రీనివాస్, మహేందర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూల మలుపులు..!

- కానరాని సూచికబోర్డులు, స్పీడ్ బ్రేకర్లు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



నడిగూడెం వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



చాకిరాల వద్ద ప్రమాదకరంగా ఉన్న కూడలిలో కానరాని హెచ్చరిక బోర్డులు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్లలో మూలమలుపులు ఉండడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలువురు గాయాలపాలై, మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలోని మసీదు సెంటర్, తెల్లబెల్లి నుంచి రత్నవరం వెళ్లే రహదారి, రామాపురం నుంచి ఎక్లాస్‌ఖాన్‌పేటకు వెళ్లే రహదారి, నడిగూడెం నుంచి చాకిరాల గ్రామాల మధ్య నాలుగు చోట్ల సాగర్ ఎడమ కాల్వ వద్ద ప్రధాన రహదారి, సిరిపురం నుంచి నారాయణపురంకు వెళ్లే రహదారి, వేణుగోపాలపురం నుంచి బృందావనపురానికి వెళ్లే రహదారి, కరివిరాల నుంచి చెన్నకేశ్వాపురంకు వెళ్లే రహదారిపై మూడు చోట్ల, తెల్లబెల్లి నుంచి ఎక్లాస్‌ఖాన్‌పేటకు వెళ్లే రహదారిపై, వల్లాపురం నుంచి చనుపల్లికి వెళ్లే రహదారిపై రెండు చోట్లలో మూల మలుపులు మరీ ప్రమాదకరంగా మారాయి. ఈ మూలమలుపుల వద్ద కంపచెట్లు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నడిగూడెం, చాకిరాల రహదారిపై సాగర్ కాల్వ వద్ద రెండేళ్ల క్రితం జరిగిన రెండు ప్రమాదాల్లో ఆటోలు బోల్తా పడి చాకిరాలకు చెందిన ఓ యువకుడు, మునగాల మండలం కలకోవకు చెందిన ఓ వృద్ధురాలు మృత్యువాతపడ్డారు. ఇంకా పలువురు క్షతగాత్రులయ్యారు. రత్నవరం, తెల్లబెల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారిపై ఏడాది క్రిందట ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. నారాయణపురం, సిరిపురం గ్రామాల మధ్య ఉన్న సాగర్ ఎడమకాల్వ మూలమలుపు వద్ద ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మృతిచెందాడు. అలాగే ఈ రహదారులపై అనేకసార్లు ద్విచక్రవాహనాలు, ఆటోలు కూడా ప్రమాదాలకు గురయ్యాయి. ఇటీవల చాకిరాల నాలుగు రహదారుల వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. అలాగే నడిగూడెం నుంచి బృందావనపురానికి వెళ్లే రహదారిలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు ఒకరికి తీవ్రగాయాలయ్యాయి.

కనిపించని హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు..

మండల వ్యాప్తంగా ఉన్న పలు మూలమలుపుల వద్ద ఏక్కడా హెచ్చరికల బోర్డులు కనిపించని పరిస్థితి. దీంతో వేగంగా వస్తున్న వాహనదారులు మూలమలుపు కనిపించక ప్రమాదాలబారిన పడుతున్నారు. మరీ రాత్రి సమయంలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు, భవనాల శాఖ అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి



బృందావనపురం నుంచి నడిగూడెంకు వెళ్లే రహదారిలో పలు చోట్ల ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. నాలుగు మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. దగ్గరకు వచ్చేంతవరకు ఎదురుగా వస్తున్న వాహనం తెలియదు. రెండు ఆటోలు ప్రమాదాలకు గురై ఇద్దరు మృతి చెందారు. అనేక సార్లు ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– పుట్టా సీతయ్య, బృందావనపురం

అధికారులు స్పందించాలి



నిత్యం ప్రమాదాలు జరుగుతున్న రహదారులపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి నివారణ చర్యలు చేపట్టాలి. మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. అదే విధంగా రోడ్డుకు ఇరుపక్కలా అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగించి రహదారులను వెడల్పు చేయాలి. చాకిరాల నుంచి శ్రీరంగాపురానికి వచ్చే రహదారిపై పలు చోట్ల మూల మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి.

– ఎల్.వీరబాబు, శ్రీరంగాపురం

కంఠమహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



హుజూర్‌నగర్‌రూరల్ : నాగన్నగౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరంలో గల శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయం 3వ వార్షికోత్సవాన్ని నిర్వాహకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు యరగాని నాగన్నగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామంలో 5ఎకరాల భూమి కేటాయించాలని, మద్యం లైసెన్స్‌లలో గౌడ కులస్తులకు 15శాతం నుంచి 25శాతానికి పెంచాలనే విషయంపై త్వరలో ముఖ్యమంత్రి రేంవత్‌రెడ్డిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మేకపోతులు వెంకటేశ్వర్లు, గౌడ సొసైటీ అధ్యక్షుడు గండు సైదులుగౌడ్, యరగాని నర్సింహారావు, నాగయ్య, రాము, భిక్షం, సైదులు, వీరబాబు, మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలోని మాధరాయినిగూడెం గ్రామానికి చెందిన మోదాల సీతారాములు కుమారుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబాన్ని ఆదివారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఐఎన్‌టీయూసీ నాయకులు చింతకాయల రాము, సలిగంటి జానయ్య, మేకపోతుల వీరబాబు, అమరబోయిన ప్రసాద్, వెంకన్న, రమేష్, వీరయ్య, ఆవుల వీరేశం తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : కుటుంబాన్ని పరామర్శిస్తున్న యరగాని నాగన్న

సాగర్ నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలి

గరిడేపల్లి : సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరించడం సరికాదని, నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేసి పంటలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నీరు ఇస్తుందనే ఆశతో ఎకరాకు రూ.30వేలు ఖర్చు చేసి పంటలు వేసుకున్నారని, ఇప్పటి వరకు బావులు, బోర్లతో పంటలు తడుపుకున్నారని, భూగర్భజలాలు అడుగంటడంతో బావులు ఎండి, బోర్లు తగ్గి వేసిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే సాగుకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, పంటలు ఎండిపోతే పశువులకు కూడా మేత కరువుతుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఎడ్ల అంజిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు మండే లింగరాజు, చామకూరి కాశయ్య, వెంకన్న, పున్నయ్య, సైదులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో పట్టణం అభివృద్ధి



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరావు

హుజూర్‌నగర్ : పట్టణంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 4వవార్డులో అప్పటి ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంజూరు చేసిన నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను కౌన్సిలర్ వోరుగంటి నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో స్థానికులు శివరామరాజు, సాగర్, శ్రీనివాసరావు, వీరయ్య, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవివాహం చేసుకున్న దివ్యాంగులు



ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులను సన్మానిస్తున్న అద్దంకి దయాకర్

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి, దివ్యాంగుడు సామపంగు శ్రీకాంత్ జిల్లాలోని నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన దివ్యాంగురాలు తోట సునీతను కులాంతర వివాహం చేసుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆదివారం హైదరాబాద్‌లో కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఆదర్శంగా నిలిచిన దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ డా.గురిజాల రాధారాణి పాల్గొని మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థ పోవాలంటే రాబోయే కాలంలో యువత కులాంతర వివాహాలు చేసుకోవాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని యువత భవిష్యత్‌లో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగ దంపతులను కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్ ఎస్వీ సత్యనారాయణ, మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి.సాంబశివరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, నాస్తిక సమాజం నాయకులు బైరి నరేష్, సామాజిక సేవకుడు అంబేద్కర్, బిబిషా తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు



సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో పరిధిలోని భారత్ పెట్రోల్‌బంక్ సమీపంలో ఆదివారం దాత రావులపల్లి ప్రసాద్ సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దాతల సహకారంతో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో దాత రావులపల్లి ప్రసాద్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, రాచకొండ రాంమోహన్‌రావు, గుండా సత్యనారాయణ తదితరులున్నారు.

సోమప్ప దేవాలయంలో..

మండలంలోని బురుగులతండాలో గల సోమప్ప దేవాలయంలో దాత ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో 12సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇరుగంటి శ్రీనివాస్‌శాస్త్రీ, దాతలు రాచకొండ విజయలక్ష్మి, మహాలక్ష్మి, ఈశ్వరమ్మ, రోజారాణి, వీరప్ప, అజయ్, ప్రవీణ్, అఖిల్, రహిమూద్దీన్, కృష్ణారావు, సత్తార్, సౌందుమీయా, గోపి, వినోద్, వెంకటేశ్వర్లు, వెంకట్రాం, చంద్రయ్య తదితరులున్నారు.

జగన్నాథపురం వాసికి అవార్డు



షేక్ జానీకి అవార్డు, ప్రశంసాపత్రం అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసనాయుడు

మునగాల : మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన షేక్ జానీకి అవార్డు లభించింది. జానీ స్థాపించిన మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ద్వారా ఇప్పటికి 18సార్లు రక్తదానం చేశాడు. దీనిని గుర్తించిన తాసుబల్లి ఫౌండేషన్ నేషనల్ బ్లడ్ సర్వీసు సంస్థ జానీకి భారత సేవారత్న అవార్డుకు ఎంపిక చేసింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం అక్కయ్యపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసనాయుడు చేతులమీదుగా జానీ ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నారు. తనకు అవార్డు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని జానీ తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

గరిడేపల్లి : మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సీతారాంరెడ్డి మాట్లాడారు. ఉచిత వైద్యసేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరం నిర్వహించడం పట్ల క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అంజన్‌రెడ్డి, బండ నర్సిరెడ్డి, జిలకర వీరస్వామి, సుంకర క్రాంతికుమార్, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, లాయర్ విశ్వనాథం, కొణతం ఆదిరెడ్డి ఉన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, క్లబ్ నిర్వాహకులు

రిజర్వేషన్లు, ఉద్యోగాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మఠంపల్లి : కృష్ణతండాలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి : రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వేషన్లు, ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కృష్ణతండాలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఇచ్చిన ఏఒక్క హామీ పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు 60ఏళ్లైనా చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టు కేవలం 3ఏళ్లకే మరమ్మతులకు గురైందన్నారు. గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉండి వారు అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రహరీకి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రిని స్థానిక నాయకులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ మంగా, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మున్నూరుకాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు కోరారు. ఆదివారం మండల పరిధిలోని లింగగిరిలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.500కోట్ల నిధులు కేటాయించాలని, రాష్ట్రంలోని 33జిల్లాల్లో కాపు విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చలమలా రాఘవయ్య, కాసర్ల నాగేశ్వరావు, సతీష్, చిన వెంకటేశ్వరరావు, భిక్షం, రమేష్, రాయకృష్ణ, వెంకటేశ్వర్లు, నాగసైదులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ ప్రమీల తదితరులు

మునగాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 3న జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి చెకుముఖీ సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ జాఫర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సైన్స్ సంబరాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షేక్ జాఫర్ మాట్లాడుతూ.. 30ఏళ్లుగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖీ సైన్స్ సంబరాలను విజయవంతంగా నిర్వహిస్తుందని, ఈ సంవత్సరం మండల కేంద్రంలో పలువురు గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంబరాల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి మండల స్థాయి ప్రథమస్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్‌బాబు, మాజీ ఎంఈఓ ఒరుగంటి రవి, మాజీ అధ్యక్షుడు డీఎస్.స్వామి, గ్రామపెద్దలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మండలంలోని మాధవరంలో గ్రామానికి చెందిన వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి జిల్లా స్థాయి చెకుముఖీ సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సైన్స్ సంబరాలను విజయవంతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు.

యాసంగి సాగుకు నీటిని విడుదల చేయాలి

నడిగూడెం : ప్రస్తుత యాసంగిసాగుకు ఆయకట్టు గ్రామాలకు సాగర్ నీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సాగు కష్టంగా మారిందన్నారు. బావులు, బోర్లలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయని, సాగర్ నీరు విడుదల చేస్తే భూగర్భ జలాలు పెరిగే అవకాశముందన్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి నీటిని వెంటనే విడుదల చేయాలన్నారు.

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న డీఈ రమేష్

మోతె : మండల పరిధిలోని రాఘవాపురం క్రాస్‌రోడ్డు సమీపంలో గల ఎస్సారెస్పీ 36ఎల్ మేజర్ కాల్వను ఆదివారం ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆదేశాల మేరకు డీఈ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి నీటి వాటా గురించి ఆయనతో చర్చించారు. ఆయన వెంట ఏఈ లింగయ్య, మోతె, నడిగూడెం మండలాలకు చెందిన రైతులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని భారతీ విద్యామందిర్ పాఠశాలలో 2003–2004 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కలుసుకుని పలకరించుకున్నారు. ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. 20ఏళ్ల తర్వాత కలసుకువడంతో ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ నరేష్, ఉపేందర్, గోపికృష్ణ, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

గత ప్రభుత్వ విధానాలతో విద్యావ్యవస్థకు తీవ్రనష్టం

భానుపురి : ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం, గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వాల విధానాల కారణంగా విద్యావ్యవస్థకు తీవ్ర నష్టం జరిగిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రతి గ్రామానికి ఒక ప్రభుత్వ పాఠశాల నెలకొల్పామని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్, నాయకులు కొనపర్తి యశ్వంత్, ఓర్సు మున్నా, తండు విజయ్‌కృష్ణ, గడ్డం నాగరాజు, అభినయ్, నవీన్ పాల్గొన్నారు.

యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చివ్వెంల : దురాజ్‌పల్లి గ్రామ శివారులోని శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) ఆలయ ప్రాంగణంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, వీరబోయిన వెంకటేశ్వర్లు, తండు శ్రీనివాస్, పూర రామ్మూర్తి, మర్యాద సైదులు, వీరస్వామి యాదవ్, లింగయ్య, భిక్షపతి, చలపతిరావు, వసంత సత్యనారాయణ పిల్లైయాదవ్, అల్లి నాగయ్య, మహేష్, దశరథ్, వెంకట్, నాగయ్య, శ్రీశైలం, యాదగిరి, దేవలింగం తదితరులు పాల్గొన్నారు.